



కారు తలుపు తీసి వేసిన చప్పుడు విన్న అన్నపూర్ణమ్మ గారు గబ గబ మేడదిగి వచ్చి

మీ నాన్నగారు యింకా యింటికి రాలేదురా' అన్నారు గుమ్మంలో అడుగు పెట్టిన కొడుకుతో బేలగా ఫేక్టరి నించి అలసిపోయి ఆలస్యంగా వచ్చిన బాస్కర్ తల్లి మాట విని ఆశ్చర్యంగా

ఎక్కడికి వెళ్ళారు? అని అడిగాడు

కుప్పుస్వామి గారిని కలిసి చాలా రోజులైంది వెళ్ళి చూసి వస్తానని సాయంత్రమనగా బయలుదేరారు డ్రైవర్ని అడిగితే కుప్పుస్వామి గారి యింటి గేటు దగ్గర దిగిపోయి గంట పోయాక రమ్మని చెప్పేరట గంట తర్వాత వెళితే కుప్పుస్వామి గారిల్లు తాళం వేసి వుందిట' డ్రైవర్‌కి యేం చెయ్యాలో తెలీక కాస్సేపు చూసి వచ్చేశాడట అన్నారు అన్నపూర్ణమ్మ గారు ఆందోళనగా బాస్కర్ అలసటగా సోపాలో వాలిపోతూ

నారాయణా' అంటూ డ్రైవర్ని కేక వేశాడు అన్నపూర్ణమ్మ చెప్పిన విషయాన్నే డ్రైవర్ మళ్ళీ చెప్పాడు బాస్కర్ తండ్రి రామచంద్రం గారిది చాలా నియమబద్ధమైన జీవితం' అంతా టైము ప్రకారం జరగవలసిందే' ఒక యేడాదిగా ఆయన స్వంత ఫేక్టరిని కొడుకుకి అప్పజెప్పి రిటైర్డ్ జీవితాన్ని గడుపుతున్నారు రంచనుగా ఆరు గంటలకి లేవడం ఒక మైలు నడవడం ఎదు గంటలకి ఒక కప్పు కాపీ తర్వాత పేపరు చదువుకోవడం సరిగ్గా పదయే సరికి బోజనం చేసెయ్యడం మళ్ళీ మద్యాహ్నం టిఫిను తర్వాత సాయంత్రం వాకింగ్' ఇలా రాత్రి బోజనం రాత్రి పడుకోవడం వగైరా విషయాల్లో యింతదాకా టైము తప్పడం అంటూ జరగలేదు అలాంటిది సాయంత్రం స్నేహితుడిని చూసి వస్తానంటూ బయలు దేరి రాత్రి పధైనా ఆయన యిల్లు చేరక పోవడం అన్నపూర్ణమ్మకే గాక బాస్కర్‌కి ఆందోళనని కలిగించింది బాస్కర్‌కి వెంటనే యేం చెయ్యాలో తోచలేదు ఆలోచిస్తూ కూర్చున్న కొడుకుతో అన్నపూర్ణమ్మ గారు

కుప్పుస్వామిగారింటికి ఫోన్ చేసి చూడు' నాకు నెంబరు తిలీలేదు అన్నారు బాస్కర్ లేచి వెళ్ళి డైరెక్టరి తీసి పోన్ నెంబరు వెతికి ఫోన్ చేశాడు రెండు నిముషాలు రింగ్ అయిన తర్వాత యెవరో పోన్ యెత్తి హల్లో అన్నారు బాస్కర్ ఆతృతగా

కుప్పుస్వామి గారు వున్నారా? అని అడిగాడు అవతల్నించి

లేరండీ నాలుగు రోజుల క్రితం వాళ్ళ మేనకోడలు పెళ్ళికి అందరూ డిల్లీ వెళ్ళారు అని సమాదానం వచ్చింది బాస్కర్ ఆశ్చర్యంగా

మరి మీరు ? అన్నాడు

• నేను వాళ్ళ పక్కింటి వాళ్ళ అబ్బాయిని' రోజూ రాత్రిళ్ళు వచ్చి కాస్త పడుక్కో మని తాళం యిచ్చి వెళ్ళారు వాళ్ళు ఆదివారం బయలు దేరి వస్తారను కుంటాను

బాస్కర్‌కి అతనితో మాట్లాడ వలసిందింకేమి లేదనిపించి

థాంక్స్ ' వస్తే రామచంద్రం గారి అబ్బాయి పోన్ చేశాడని చెప్పండి అంటూ పోన్ పెట్టేశాడు అన్నపూర్ణమ్మ గారు ఆతృతగా కొడుకు వైపు చూశాడు బాస్కర్

బయపడకమ్మా' కుప్పుస్వామిగారు వూళ్ళో లేరట ఆ విషయం తెలిసి ఏకృష్ణమూర్తి గారింటికో శ్యామ సుందర్ గారింటికో వెళ్ళి వుంటారు అక్కడే బోజనం చేసేసి వస్తూ వుండి వుంటారు అన్నాడు ఓదార్పుగా ఆ మాటలు తల్లిని వూరడించడానికి అన్నాడు గాని అలా జరిగి వుండదని యిద్దరికీ తెలుసు రామచంద్రం చెప్పాపెట్టకుండా అలా స్నేహితుల యిళ్ళకి వెళ్ళేరకం కాదు ఒక వేళ అలా వెళ్ళాల్సి వచ్చినా బోజనానికి వుండదు ఆయన నియమిత మైన వేళల్లో నియమిత మైన ఆహారం తీసుకునే మనిషి' అన్నపూర్ణమ్మ కళ్ళల్లో నీళ్ళక్కడే తక్కువగా వున్నాయి ఆవిడ కొడుకు చేతి మీద చెయ్యి వేస్తూ

బాస్కర్' నాకేమిటో బయంగా వుంది మీ నాన్న అలా యెక్కడికీ వెళ్ళే మనిషి కారు' ఒక వేళ అలా వెళ్ళాల్సివచ్చినా నాకు పోన్ చేసి చెప్పకుండా వుండరు అంది బాస్కర్‌కి బయంగానే వుంది ఇంతదాకా అతనికి యిలాంటి పరిస్థితి

యెదురవలేదు అతను చాలా కాలం తండ్రిచాటు బిడ్డగానే పెరిగాడు తను అధైర్యపడితే తల్లి మరి బెంబేలెత్తి పోతుందని

అమ్మా! ఇవాళ నాకు నువ్వు యింతదాకా కాఫీ యివ్వలేదు అన్నాడు తల్లిని మాటల్లో మరిపించడానికి ప్రేక్షరినించి యే వేళకి వచ్చినా వస్తూనే తల్లి చేతి కాఫీతాగడం బాస్కర్కి అలవాటు బాస్కర్ అలా అనగానే అన్నపూర్ణమ్మ

అయ్యో! మరిచేపోయాను ఇవాళేమిటో నా మనసు మనసులో లేదు అంటూ వంటింటి వైపు నడిచింది ఎంత అయిశ్వర్యమున్నా పనివాళ్ళున్నా ముగ్గురికే గదా అంటూ వంటా వార్పూ ఆవిడే స్వయంగా చేస్తుంది తల్లి అటు వెళ్ళగానే బాస్కర్ నిట్టూరుస్తూ డైరెక్టరిలో కృష్ణమూర్తి గారి నెంబరు వెతికి ఫోన్ చేశాడు క్లబ్బు పక్షి అయిన కృష్ణమూర్తిగారు అదృష్టవశాత్తూ యింట్లోనే వున్నాడు విషయం తెలియగానే

డోంట్ వర్రీ మై బాయ్! నేనిప్పుడే వస్తాను వచ్చేటప్పుడు శ్యామ్ వాళ్ళింటికి వెళ్ళి చూసి వస్తాలే! వాళ్ళకి ఫోన్లేదు అమ్మని కంగారు పడవద్దని చెప్పు అన్నాడు ఆయన ఆ మాట అనగానే బాస్కర్కి కొంచెం ధైర్యం వచ్చినట్లనిపించింది ఎందుకో అతనికి ఆ పరిస్థితికి తను వంటరిగా యెదుర్కోలేననిపించసాగింది కృష్ణమూర్తిగారు రామచంద్రంలాగ లక్షాధికారి కాకపోయినా వూళ్ళో చాలా పలుకుబడి కల వ్యక్తి అవతల పోలీసు కమిషనరు దగ్గర్నుంచి ఇవతల స్మగులర్ల దాకా అయన పరిచయస్తులేనని చెప్పుకుంటూ ఉంటారు అన్నపూర్ణమ్మ కాఫీ తసుకు వచ్చి కొడుకు చేతికి అందిస్తూ వుండగా గడియారం పదకొండు గంటలు కొట్టింది ఆ శబ్దం వింటూనే అన్నపూర్ణమ్మ వెక్కి వెక్కి ఎడుస్తూ సోఫాలో కూలబడిపోయింది

* * * *

కృష్ణమూర్తిగారితో పాటు శ్యామసుందర్ అయన బార్య వచ్చారు పనివాళ్ళు గూడా యిళ్ళకి వెళ్ళకుండా గుస గుసలాడుతూ అక్కడే తచ్చాడుతున్నారు తల్లిని ఓదార్చడానికి శ్యామసుందర్ భార్య రావడం చేత బాస్కరికి కాస్త మనసు కుదుటపడినట్టయింది పైగా కృష్ణమూర్తిగారు వస్తూనే పరిస్థితిని తన అదుపులోకి తీసుకున్నారు రాగానే డ్రైవర్ని తెలిసిన వాళ్ళిళ్ళకి పంపించి ఫోన్లు వున్న స్నేహితులకి చుట్టాలకి ఫోన్లు చేసి రామచంద్రంగారు యెక్కడికి యెవరింటికి వెళ్ళలేదని ఖచ్చితంగా నిర్ధారించుకుని కృష్ణమూర్తిగారు ఆఖరి ప్రయత్నంగా పోలీసు కమిషనర్కి ఫోన్ చేశారు ఆయన విషయమంతా విని తను యెంక్వయిరి చేయిస్తానని మరో గంట లోపల తనే ఫోన్ చేస్తానని చెప్పాడు పోలీసువాళ్ళ విషయం తెలిసేదాకా వూరికే కూర్చోవటం ఎందుకని కృష్ణమూర్తిగారు [illegible]

# "ఆఖరిక్షణాలు"

తసుకుని కుప్పుస్వామి గారింటికి బయలుదేరారు కుప్పుసామిగారింటికి వెళ్ళి వాళ్ళు కొత్తగా తెలుకున్నదేమి లేదు అక్కడ కాపలా పడుక్కున్న ఎక్కింటి అబ్బాయే కళ్ళు నులుముకుంటూ తలుపు తీశాడు ఆ కుర్రాడు రాత్రి ఎనిమిది తర్వాతవచ్చి వుండటం చేత సాయంత్రం రామచంద్రంగారు అటు వచ్చారో లేదో అతనికి తెలియలేదు కుప్పుస్వామి గారింటి నించి ఓ అర కిలో మీటరు నడిస్తేగాని షాపులూ గట్రా వున్న సెంటరు రాదు ఒకవేళ రామచంద్రంగారు టాక్సీ కోసం అంత దూరం నడిచి వచ్చి యే యెక్సిడెంట్కో గురవలేదు గదా? అన్న ఆలోచన వచ్చి కృష్ణమూర్తిగారు చుట్టూ చూశారు కాని అర్ధరాత్రి అవటం చేత వీదులన్నీ నిర్మానుష్యంగా వున్నాయి చేసేది లేక ఇద్దరూ యింటికి తిరిగి వచ్చేసరికి శ్యామసుందర్ కమిషనర్గారు ఫోన్ చేశారని రామచంద్రంగారి ఫోటో కావాలంటే డ్రైవర్ చేతికియిచ్చి పంపించానని చెప్పాడు బాస్కర్కి తల్లిలాగ గట్టిగా యేడవాలనుంది దుఃఖం గుండెల్లోంచి యెగదన్నుకు వస్తోంది గాని అతనికి యేడుపు రావటం లేదు అందరూ యేవో తోచిన మాటలు చెప్పి తల్లికొడుకులని

ఓదారుస్తున్నారు శ్యామసుందర్ బార్య కాఫీలు కలిపించి అందరికి సప్లై చేసింది కాఫీలు తాగుతుండగా మళ్ళీ ఫోన్ రింగ్ అయింది కృష్ణమూర్తిగారు కాఫి కప్పును పక్కకి పెట్టి వెళ్ళి ఫోన్ తీశారు అందరూ ఆతృతగా ఆయన వైపు చూడసాగారు ఆయన

హలో! ఆఁ! ఆహా! అలాగా! ఇప్పుడే బయలుదేరుతాం! అంటూ పొడి మాటలు మాట్లాడుతూ వుండటం చేత అవతలివాళ్ళు యేం చెప్తున్నారో యెవరికి తెలియలేదు కృష్ణమూర్తిగారు ఫోన్ క్రెడిల్ చెయ్యగానే బాస్కర్ ఆతృతగా

అంకుల్! ఏమైనా ఇన్ఫర్మేషన్ తెలిసిందా? అని అడిగాడు కృష్ణమూర్తిగారు తల అడ్డంగా వూపుతూ

ఏం తెలియలేదట మనం పోలీస్ స్టేషన్కి వెళ్ళాలి ఆయన గురించి యింకా వివరాలు కావాలట బయలుదేరు బాస్కర్! అంటూ బాస్కర్ని తొందరపెట్టాడు తమతో డ్రైవర్ని గూడా ఆయన రానివ్వలేదు కారు ఎందుకైనా అవసరం వస్తుంది అంటూ బాస్కర్వాళ్ళ కారుని అక్కడే వదిలి ఆయన తన కారులో బయలుదేరారు కారు డ్రైవ్ చేస్తున్న ఆయన యిల్లు దాటి కొంత దూరం వెళ్ళేదాకా మౌనంగా వుండిపోయారు కారుని అనువుగా వున్న ఒక చోట తసుకువెళ్ళి రోడ్డు వారగా ఆపుతూ ఆయన

బాస్కర్! ఒకొక్కసారి చిన్నవాళ్ళే పెద్దవాళ్ళకి ధైర్యం చెప్పాల్సిన పరిస్థితులు వస్తూ వుంటాయి ఇప్పుడు నీకు అలాంటి పరిస్థితే యెదురైంది మనం పోలీస్స్టేషన్కివెళ్ళటం లేదు మార్చురీకి వెళుతున్నాం మనం యిచ్చిన ఫోటో ని బట్టి మీ నాన్నగారి శవాన్ని గుర్తుపట్టారట నువ్వు గుండె రాయి చేసుకుని మీ అమ్మగారిని ఓదార్చాలి అన్నాడు బాస్కర్ మెదడు మొద్దుబారి నట్టయిపోయింది అంతదాకా కంఠంలో సుళ్ళు తిరుగుతున్న దుఃఖం ఆనకట్ట తెంచుకున్న నదిలా బయటపడిపోయింది అంకుల్! అంటూ బోరున యేడుస్తూ కృష్ణమూర్తిగారి భుజం మీద వాలిపోయాడు అతనిదు ఖావేగం తగ్గేదాకా కృష్ణమూర్తిగారు ఏం మాట్లాడలేదు ఓదార్పుగా అతని భుజం తడుతూ మౌనంగా వుండిపోయారు రెండు నిముషాల తర్వాత తెరుకుని కళ్ళు తుడుచుకుంటూ బాస్కర్

కాని అంకుల్! నాన్నగారు సాయంత్రందాకా బాగేనే ఉన్నారు ఏదైనా ఏక్సిడెంటు అయి ? అంటూ మాట పూర్తి చెయ్యలేనట్లు ఆగిపోయాడు

కాదు హార్ట్ యెటాక్ అని డాక్టర్ అన్నాడట ఏం జరిగింది, ఎలా జరిగింది అన్నది మనం అక్కడికి వెళితేగాని తెలియదు అంటూ కృష్ణమూర్తిగారు కారు స్టార్ట్ చేశారు మార్చురీకి వెళ్ళి తండ్రి శవాన్ని చూడగలనా చూసి తట్టుకోగలనా అనుకున్న బాస్కర్ చిత్రంగా యెటువంటి స్పందనా లేని మనసుతో తెల్లని బట్ట కప్పివున్న తండ్రి శవాన్ని చూశాడు గుర్తుపట్టి సంతకాలు పెట్టమన్న కాగితాల మీద సంతకాలు పెట్టాడు నేలమీద పడి పొర్లి పొర్లి ఏడుస్తున్న తల్లిని చూసేదాకా మొద్దుబారి పోయిన అతని మనసు తెరుకోలేదు రెండు చేతులతో మొహం కప్పుకుని సోఫాలో కూలబడిపోయిన అతని చెవులకి

కుప్పుస్వామి గారింటికి వెళ్ళి ఆయన వూళ్ళో లేడని తెలుసుకుని టాక్సీ కోసం సెంటర్కి వస్తూ దారిలో గుండె నెప్పి వచ్చి పడిపోతే చెప్పులు కుట్టుకునే కుర్రాడెవరో నోట్లో నీళ్ళు పోశాడట దురదృష్టం కాకపోతే యెప్పుడూ జేబులో పర్సు పెట్టుకు తిరిగే మనిషి యివాళ పర్సు యింట్లో మరిచిపోవాలా? ఆఖరికి అలా రోడ్డు మీదచెప్పులు కుట్టుకునే వాడి చేతిలో ప్రాణాలు వదిలిన ఆయన శవం యెవరిదో తెలియక వీళ్ళు పోలీసులకి తెలియజేసేదాకా అనాద శవంలాగ ఆస్పత్రి శవాల గదిలో పడుందట! పార్వతీదేవిలాంటి బార్య శ్రీరామచంద్రుడంతటి కొడుకు కుబేరుడంతటి అయిశ్వర్యంవున్నా అనాదలాగ నడిరోడ్డు మీదమరణం ఆయనకి తప్పిందికాదు చూశావా? అందుకే మనిషి జీవితం అంతాగడవటం ఒక ఎత్తూ ఆఖరి క్షణాలు గడవటం ఒక ఎత్తూ అన్నారు తీలగా ఎవరి మాటలో వినిపించసాగాయి □